సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 95 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 03.08.2025



## హ్యాపీ బర్త్ డే..

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు.



# దేవాదుల భూసేకరణ స్పీడప్ చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ పనులు, ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మినిస్ట్రీ అఫ్ సివిల్ ఏవియేషన్ జాయింట్ సెక్రటరీ పడం లాల్ నెగి అన్నారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఆయన శనివారం దేవాదుల ప్రాజెక్ట్ పనుల పురోగతిని కలెక్టరెట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దేవాదుల ప్రాజెక్టు పనుల పురోగతి ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో దేవాదుల ప్రాజెక్టు పనులు 85 శాతం పూర్తయ్యాయని, త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో సీడబ్ల్యూసీ డైరెక్టర్ శ్రీనివాస్, కేంద్ర జల వనరుల సైంటిస్ట్ గౌతం , ఇరిగేషన్ ఎస్ఈ సుధీర్, ఈఈ ప్రవీణ్, వినయ్ బాబు, మంగ్లీ లాల్, డీఈ, ఏఈలు పాల్గొన్నారు.






# పుస్తక దానం చేయాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- ఘనంగా కలెక్టర్ జన్మదిన వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** పుట్టిన రోజులు, వివాహాలు, పదోన్నతులు వంటి శుభ సందర్భాలను పాఠశాలలు, పిల్లల అభ్యున్నతికి అంకితం చేస్తూ పుస్తకాల దానం చేయాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ జన్మదినం సందర్భంగా ఓ విశిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుస్తకాంజలి పేరుతో ప్రభుత్వ పాఠశాలల గ్రంథాలయాలను పుస్తకాలతో నింపి కళకళలాడే పరిసరాలుగా మార్చే దిశగా కలెక్టర్ అడుగు వేశారు. ఇందులో భాగంగా యశ్వంతపూర్ పాఠశాలకు పుస్తకాలను బహుకరించి, విద్యార్థులకు పఠనపు అలవాటును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా శుభారంభం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లైబ్రరీ పుస్తకాలను ఆసక్తిగా చదివేలా ప్రోత్సాహించాలన్నారు. అందరూ పుస్తక దానం చేస్తే




కొన్ని సందర్భాల్లో పాఠశాల లైబ్రరీ కోసం ఖర్చు చేసి పుస్తకాలు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండకపోవచ్చని..ఎందుకంటే చాలామంది ఇంట్లో ఇప్పటికే చదివి ఓ మూలన ఉంచిన పుస్తకాలు ఉంటాయని, వాటిని మళ్లీ చదివే అవకాశం లేకపోతే అలాంటి పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి అందించగలిగితే, అవి చిన్నారుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరంగా మారుతాయని కలెక్టర్ సూచించారు. అంతేకాక లైబ్రరీలు పిల్లలకు బోరుగా కాకుండా, ఆసక్తి రేకెత్తించే స్థలాలుగా మారాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీనివాస్, జీసీడీవో గౌసియా బేగం, హెడ్ మాస్టర్ దివాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### కలెక్టర్‌కు పలువురి శుభాకాంక్షలు..

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పోచంపల్లి రజితా శ్రీనివాస్, జర్నలిస్ట్ వినయ్ కుమార్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు. అలాగే కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఆర్టీఏ మెంబర్ చిలువేరు అభిగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు స్వీట్స్, బొకే అందించి జన్మదిన శుభాకంక్షలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.










# కవితక్క దీక్షను జయప్రదం చేయండి

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించేందుకు బీసీ బిల్లు ద్వారా 42 శాతం రిజర్వేషన్ కోసం ఈనెల 4 నుంచి 7వరకు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో చేపడుతున్న 72 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యునైటెడ్ పూలే ఫెడరేషన్ రాష్ట్ర కోకన్వీనర్ గొరిగే నరసింహ కురుమ, గొప్పు సదానందం, తెలంగాణ జాగృతి జనగామ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళీ పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నరసింహులు మాట్లాడుతూ కవితక్క బీసీల కోసం ఉద్యమం చేస్తుంటే కావాలని కొందరు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తక్షణమే కవితక్క చేసే దీక్షకు మద్దతు ఇచ్చి వారి యొక్క నిజరూపాన్ని నిరూపించుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి మాట్లాడుతూ కవితక్క బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కోసం ఎల్లవేళలా కష్టపడుతూ ముందుకు సాగుతున్న తరుణంలో కొంతమంది ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా నాయకులు రేఖ, వంకుడోతు అనిత, జాగృతి జిల్లా నాయకులు అనంతుల ఆంజనేయులు, చిదురాల రాజు, కావేరి వినయ్, కన్నోజు రాజేందర్, నగర కిషన్ గౌడ్, కలకుంట్ల శ్రీనివాస్ గౌడ్, మన్యం సత్య, ఎండి అతిక్ పాషా, కండె సతీష్, కరిగి కరుణాకర్, ఎంటే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలోని నక్కవానిగూడెంలో విషాద సంఘటన చోటుచేసుకుంది. ఆకునూరు గ్రామానికి చెందిన బైకని బీరయ్య అనే వ్యక్తి కుటుంబ జీవనోపాధి కోసం నక్కవానిగూడెం వద్ద కనరాజ్ కొండయ్య వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉండగా చిన్న కుమార్తె బైకని ఉమారాణి (17) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. జూలై 31 2025న మధ్యాహ్నం 2 గంటల సమయంలో బీరయ్య, ఆయన భార్య, కుమార్తె ఉమారాణి కలిసి పత్తి పొలానికి వెళ్లారు. గడ్డి మందు పిచకారి చేసిన తరువాత, మందు తక్కువగా ఉందని భావించి తీసుకురావడానికి వెళ్లిన ఉమారాణి, అక్కడే గడ్డి మందు తాగి వాంతులు చేయడం ప్రారంభించింది. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా మొదట జనగామ ఏరియా హాస్పిటల్‌కి తరలించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు, అక్కడి నుంచి హనుమకొండలోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. మృతురాలి ఆరోగ్యం గత నాలుగు నెలలుగా బాగాలేక, తీవ్ర మనస్థాపానికి గురై ఆమె గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బచ్చన్నపేట ఎస్ఐ ఎస్కే హమీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సత్వర న్యాయం కోసం కృషి చేయాలి

## హైకోర్టు జడ్జి జూకంటి అనిల్ కుమార్

జనగామ, మన చౌరాస్తా : సత్వర న్యాయంలో భాగంగా కేసులను త్వరగా పరిష్కరించేందుకుగాను న్యాయవాదులు సహకరించాలని హైకోర్టు జడ్జి జడ్జి జూకంటి అనిల్ కుమార్ అన్నారు. శనివారం జనగామ జిల్లా కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్, జిరాక్స్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృత్తి పరంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో కలిగే ఒత్తిడిని కోర్టు ఆవరణలో వదిలిపెట్టి ఇంటికి ప్రశాంతమైన మనసుతో వెళ్లాలని న్యాయవాదులకు సూచించారు. బార్ బెంచ్ సమన్వయంతో పనిచేసి కేసులను స్పీడి డిస్పోజల్ చేయడంలో సహకరించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న కోర్టు నిర్మాణ పనులకు పరిపాలన అనుమతులు త్వరలోనే రానున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సీనియర్ సివిల్ జడ్జిలు విక్రమ్, సుచరిత, జూనియర్ సివిల్ జడ్జి శశి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దండబోయిన హరిప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పాలకుర్తి రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు ప్రసాద రావు, జాన్ రెడ్డి, శ్రీరాం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, డిఫెన్స్ న్యాయవాది మంచాల రవీందర్, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులతోనే ప్రజాస్వామ్యం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు అబ్బాస్

జనగామ, మన చౌరాస్తా : దేశంలో కమ్యూనిస్టులు బలపడితేనే దేశంలో ప్రజాస్వామ్యం కాపాడడంతో పాటు ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు. శనివారం జనగామలోని పూసల భవన్‌లో జరిగిన పార్టీ జిల్లా శాఖ కార్యదర్శిల సమావేశానికి రాపర్తి రాజు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో స్వతంత్ర అనంతరం బూర్జువా పాలక వర్గాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాల వలన దేశంలోని ప్రజలు పేదరికంతో పాటు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఓట్ల రాజకీయాలు తప్ప ప్రజల అభివృద్ధికి చేసింది శూన్యం అని, దేశంలో అన్ని వనరులున్న అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దేశంలో చదువుకున్న యువత మేధస్సును ఉపయోగించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యా వైద్యం ఉచితంగా అందించాలన్నారు. ప్రజల సంపాదనలో ఎక్కువ శాతం విద్యా వైద్యం కోసం ఖర్చు చేసి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలు ప్రశ్నించకుండా నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రశ్నించిన వారిని



అణిచివేస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే దేశంలో కమ్యూనిస్టు పార్టీలు బలపడాలని దానికి ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్రి అహల్య, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, బెల్లంకొండ వెంకటేష్, భూక్య చందు నాయక్, పుత్కనూరు ఉపేందర్, బోడ నరేందర్, చిట్యాల సోమన్న, కొడపాక యాకయ్య, మండల కార్యదర్శులు గంగాపురం మహేందర్, గుండెబోయిన రాజు, ఇంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాల్వ నీళ్లను వృథా చేయొద్దు

## జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** దేవాదుల కాల్వల ద్వారా వస్తున్న నీటిని రైతులు వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శనివారం జనగామ మండలంలో ఉన్న కాల్వల ఆయన పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. జనగామ నియోజకవర్గంలో ప్రతి చెరువుకు కాల్వల ద్వారా నీరు వచ్చే విధంగా నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటి కప్పుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతున్నరని చెప్పారు. కాల్వల ద్వారా వచ్చే నీరు వృథా చేయకుండా క్రమ క్రమంగా నీటిని వాడుకోవాలని అన్నారు. కాల్వలను ఎవరు ఎక్కడ అనవసరంగా తవ్వకుండా చూసే బాధ్యత కాల్వల దగ్గర ఉన్న రైతులే చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, నాయకులు శివరాత్రి కుమారస్వామి, ఓబుల్ కేశ్వపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్, ప్రవర్ధన్, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలించాలి




**జనగామ రూరల్, మన చౌరాస్తా :** మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా మహిళా అభివృద్ధి సంస్థ (పునరావాస కేంద్రం) ఆధ్వర్యంలో గానుగుపహాడ్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్యురాలు లికిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల వచ్చే మానసిక రోగం గురుంచి వివరించారు. అన్ని రకాల మత్తు మందులు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్ ఏర్పరుచుకొని, శక్తివంతమైన భారతదేశాని నిర్మించడంలో భాగ్యస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న అందరితో నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలకృష్ణ, ఎండి షాను, బండ రాజు, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలు, ఇప్పటి వరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని, జిల్లాకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల ఇబ్బందులను తొలగించాలి

**జనగామ, మన చౌరాస్తా :** గానుగుపహాడ్, చీటకొడూరు బ్రిడ్జిలను నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని తెలంగాణ ఉద్యమ నాయకురాలు, విశ్వకర్మ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మద్దోజు గంగా భవానీ కోరారు. బ్రిడ్జి నిర్మాణం కోసం సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో జరుతుగున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి ఆరో రోజు చేరుకున్నాయి. దీక్షలకు గంగాభవానీ మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గానుగుపాడు, చిటకోడూరు బ్రిడ్జిలు లేక చాలామంది ప్రమాదాలకు గురయ్యారని అన్నారు. ప్రజా సమస్యలను అధికారులు, పాలకులు వెంటనే పరిష్కరించాలని అన్నారు.

# ప్రతి చెరువును నింపుతాం

## గ్రంథాలమ చైర్మన్ మారుజోడు రాంబాబు



**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** నియోజకవర్గంలోని ప్రతిని చెరువు నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా గ్రంథాలమ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్‌తో కలిసి ఆయన బొమ్మకురు రిజర్వాయర్ నుంచి మంగలి బండ తండా, ఖిలాషాపూర్ పటేల్ చెరువులను నింపడం కోసం కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, రైతు సంక్షమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని ప్రతి చెరువును నింపడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నామాల బుచ్చన్న, గాద మహేందర్ రెడ్డి, గంగిడి లక్ష్మారెడ్డి, మంగల్ బండ తండ మాజీ సర్పంచ్ ప్రకాశ్ రెడ్డి, నారగోని కుమార్, వడ్లకొండ శివప్రసాద్, ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

**రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్**


బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.





## అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.




## దూసుకుపోతున్న సైయారా

అహన్ పాండే, అనీత్ పడ్డా జంటగా నటించిన యూత్‌ఫుల్ ఎంటర్-టైనర్ 'సైయారా' మూవీ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ ప్రేమకథా చిత్రం ప్రస్తుతం మూడో వారంలోకి అడుగు పెట్టింది. శుక్రవారం 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'ధడక్ 2' విడుదలైనప్పటికీ 'సైయారా'కు ప్రేక్షకుల్లో ఆదరణ తగ్గలేదు. ఈ చిత్రం 15 రోజుల్లో దాదాపు రూ.284 కోట్లను రాబట్టింది. ఈ వారాంతానికి రూ.300 కోట్లు- వసూలు చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. 'సైయారా' రెండో వారంలో 107.75 కోట్లను రాబట్టింది. బాలీవుడ్‌లో రెండో వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన పదో చిత్రంగా నిలిచి రికార్డు సృష్టించింది. 'ది కశ్మీర్ ఫైల్స్' (రూ.108.97 కోట్లు-), 'దంగల్' (రూ.115.96 కోట్లు-), జవాన్ (రూ.125.46 కోట్లు-) చిత్రాలు 'సైయారా' కంటే ముందున్నాయి. మొదటివారంతో పోల్చుకుంటే.. రెండో వారంలో కలెక్షన్లు కాస్త తగ్గినప్పటికీ.. మూడోవారమూ విజయవంతంగా ప్రదర్శితమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అజయ్‌దేవ్‌గణ్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2', సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్ర పోషించిన 'ధడక్ 2'కు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందనే దక్కుతోంది. ఇది జులై 18న విడుదలైన 'సైయారా'కు కలిసివస్తోంది.